మహా సిటీ

# నమస్తే NRI .నెట్


The Global Digital Telugu News Paper for NRI's

ఆగస్టు, 2023 సంపుటి 13 , సంచిక 3

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc

15th August Happy Independence Day



తానా మహాసభలు విజయవంతం...డోనర్లు, వలంటీర్లకు సత్కారం 10వ పేజీలో...




లాస్ ఏంజెల్స్‌లో టిటిఏ మీట్ అండ్ గ్రీట్‌కు మంచి స్పందన 11వ పేజీలో...




ఆటా 18వ కన్వెన్షన్ కన్వీనర్‌గా కిరణ్ పాశం 7వ పేజీలో...




తానా ఫౌండేషన్ కొత్త కార్యవర్గం....చైర్మన్‌గా శశికాంత్ వల్లేపల్లి 9వ పేజీలో...



బిజీ హీరోయిన్‌గా శ్రీలీల 13వ పేజీలో...


RAGHAVA
Invest in your homeland, sky
for a change.
A ritzy residence. A prized possession.
*Approx – T&C Apply
1,00,000* Sft. Interconnected Sky Island
with 1 km Walking Track*
Highly Coveted Location • Potential Return on Investment • Highest Rental Yield
Effortless Buying Process • Abutting Gachibowli & Financial District
3 Towers · 45 Floors · 4 & 6 BHK
Scan to know more
Reserve your residence now +91 9289 21 21 21
sales@raghava.world www.irisbyraghava.world
Near Malkam Cheruvu, Raidurgam, Hyderabad
IRIS
by RAGHAVA
TSRERA No: P02400005078

# ఇండియా కూటమి చైర్ పర్సన్‌గా సోనియాగాంధీ?




కేంద్రంలో అధికార భారతీయ జనతా పార్టీని గద్దె దింపాలన్న లక్ష్యంతో 26 పార్టీలతో ఏర్పడిన ప్రతిపక్షాల కూటమి సమన్వయ కమిటీ చైర్‌పర్సన్‌గా కాంగ్రెస్ నేత సోనియా గాంధీ, కన్వీనర్‌గా బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఎన్నికయ్యే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. కూటమి తదుపరి సమావేశం ఆగస్టు 31, సెప్టెంబర్ 1న ముంబైలో జరుగనుంది. కూటమికి చెందిన 11 మంది సభ్యుల సమన్వయ కమిటీ చైర్‌పర్సన్‌గా సోనియా గాంధీని, కన్వీనర్‌గా నితీశ్ కుమార్‌ను ఈ సమావేశాల్లో ఎన్నుకోనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. కాగా విపక్ష 'ఇండియా'కూటమి మూడవ సమావేశాన్ని ముంబైలో నిర్వహించనున్నారు. అగస్టు 31, సెప్టెంబర్ 1 రోజుల్లో ఈ సమావేశాన్ని నిర్వహించనున్నట్టు కాంగ్రెస్ శ్రేణులు వెల్లడించాయి. మోదీ ఇంటి పేరుపై పరువు నష్టం కేసులో సుప్రీం కోర్టులో రాహుల్ గాంధీకి ఊరట లభించిన సమయంలో ఈ సమావేశం జరుగనుండం గొప్ప ప్రాధాన్యత సంతరించుకుందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. ముంబైలోని గ్రాండ్ హయత్ లో ఈ సమావేశాన్ని నిర్వహించనున్నట్టు శివసేన(యూబీటీ) నేత, ఎంపీ సంజయ్ రౌత్ వెల్లడించారు. ఈ సమావేశానికి కనీసం ఐదు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరవుతారని తాము భావిస్తున్నట్టు చెప్పారు. అగస్టు 31న ఈ సమావేశం ప్రారంభం అవుతుందన్నారు. మొదటి రోజు సాయంత్రం విపక్ష నేతలకు మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే విందు ఇస్తారని తెలిపారు. కాంగ్రెస్ మహారాష్ట్ర చీఫ్ నానో పటోలే మాట్లాడుతూ ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నట్టు వివరించారు. విపక్ష పార్టీల మొదటి సమావేశం జూన్ 23న జరిగింది. ఈ సమావేశానికి ప్రతిపక్షాలకు చెందిన 16 పార్టీలు హాజరయ్యాయి. ఆ తర్వాత రెండవ సమావేశం జూలై 17,18 తేదీల్లో బెంగళూరులో జరిగింది. ఈ సమావేశానికి 26 పార్టీలు హాజరయ్యాయి. రెండో సమావేశంలోనే విపక్ష కూటమికి ఇండియా(ఇండియన్ నేషనల్ డెవలప్ మెంటల్ ఇంక్లూజివ్ అలయన్స్) అనే పేరు పెట్టారు. ఇది ఇలా వుంటే 11 మంది సభ్యులతో కో ఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేయనున్నట్టు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు.

**కాంగ్రెస్ ఎన్నికల సమరం....**

దేశంలో ఐదు రాష్ట్రాల ఎన్నికలకు మరికొన్ని నెలల సమయం మాత్రమే ఉంది. వచ్చే ఏడాది జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు ఇది సెమీ ఫైనల్స్ లాంటివి. ఈ తరుణంలో అధికార-విపక్షాలు ఈ ఎన్నికలను కీలకంగా భావిస్తున్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ ఎన్నికల సమరానికి సమాయత్తం అవుతోంది. ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆయా రాష్ట్రాల్లో పర్యటించేందుకు తేదీలు ఖరారయ్యాయి. ఛత్తీస్‌గఢ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ, మిజోరాంలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అయితే ప్రస్తుతం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుగుతున్నాయి. అవి ముగిసిన వెంటనే ఆయన రాష్ట్రాల పర్యటనకు వెళ్లనున్నారు. ఎన్నికల రాష్ట్రాల్లో పర్యటించి సమీక్షించడమే కాకుండా ర్యాలీల్లో ఆయన ప్రసంగించనున్నట్లు ఏఐసీసీ శ్రేణులు చెబుతున్నాయి. ఆగష్టు 13వ తేదీన ఛత్తీస్‌గఢ్ రాయ్‌పూర్‌తో ఆయన ర్యాలీలు ప్రారంభం కానున్నాయి. ఆగష్టు 18వ తేదీన తెలంగాణలో, ఆగష్టు 22వ తేదీన మధ్యప్రదేశ్ భోపాల్, ఆగష్టు 23వ తేదీన జైపూర్‌లో ఆయన పర్యటించనున్నారు. ఇదిలా ఉంటే.. ఎన్నికలు జరుగుతున్న ఐదు రాష్ట్రాలతో పాటు వచ్చే ఏడాది జరగబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పలు రాష్ట్రాలకు చెందిన నేతలతో ఖర్గే వరుసగా భేటీ అవుతున్నారు. ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న ఈ సమావేశాలకు రాహుల్ గాంధీతో పాటు పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ సైతం హాజరవుతున్నారు.

## బీజేపీ ఎన్నికల వ్యూహం





త్వరలో దేశంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు, ఆ తర్వాత ఆరు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనుండడంతో బీజేపీ గెలుపుకోసం వ్యూహాన్ని సిద్ధం చేసింది. జాతీయవాద అంశాలతో ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించింది. జాతీయవాద అంశాలను ప్రజల్లో మరీముఖ్యంగా యువతరాన్ని ఆకట్టుకునేవిధంగా ప్రస్తావిస్తూనే స్థానిక సమస్యలను కూడా లేవనెత్తాలని భావిస్తోంది. జాతీయవాద అంశాలపై విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించడం వెనక యువత ఓట్లను కొల్లగొట్టడమే కాషాయ పార్టీ ప్రధాన లక్ష్యంగా తెలుస్తోంది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలతోపాటు దేశ వ్యాప్తంగా ఓటర్లలో యువ ఓటర్ల సంఖ్యనే ఎక్కువ. తెలంగాణలో మొత్తం 3కోట్ల 03లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ప్రతి ఓటరు ఎన్‌రోలింగ్ జాబితాలో దాదాపు 4లక్షల మంది 18-19 సంవత్సరాల వయసు ఉన్న కొత్త ఓటర్లు చేరుతున్నారు. మొత్తం ఓటర్ల లో యువ ఓటర్ల సంఖ్య కోటికిపైనే ఉంటుందని , ప్రతీ ఎంపీ , అసెంబ్లి సెగ్మెంట్‌లో వీరి ఓట్లు గెలుపోటములను నిర్ణయిస్తాయని బీజేపీ అంచనా వేస్తోంది.

మరోవైపు కేసీఆర్‌కు దమ్ముంటే తన కొడుకు కేటీఆర్‌ను సీఎంగా ప్రకటించాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ సవాల్ విసిరారు. కరీంనగ ర్ రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనుల ప్రారంభ కార్యక్రమంలో సంజయ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు, వైద్యశాఖ సిబ్బందితోపాటు పలు ఉద్యోగ సంఘాలు, నిరుద్యోగులు సంజయ్‌ను కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలు అందించారు. అసెంబ్లీలో మంత్రి కేటీఆర్ అహంకారంతో వ్యవహరిస్తున్న తీరు సిగ్గుచేటని దుయ్యబట్టారు. కొడుకు వైఖరి చూసే కేసీఆర్ ఆయన్ని సీఎంగా ప్రకటించడంలేదని ఎద్దేవాచేశారు. కేటీఆర్‌ను సీఎంగా ప్రకటించిన వెంటనే ఒక్క ఎమ్మె ల్యే కూడా బీఆర్ఎస్‌లో ఉండరని చెప్పారు. కేటీఆర్ దమ్ముంటే గోషామహల్‌లో రాజాసింగ్‌పై పోటీచేసి గెలవాలని సవాల్ విసిరారు. ఆర్టీసీకి ఉన్న లక్షకోట్ల ఆస్తులను దోచుకునేందుకే సీఎం విలీనం డ్రామా ఆ డుతున్నారని ఆరోపించారు. ఆర్టీసీ కార్మికుల ప్రయోజనాల కోసం గవర్నర్ ప్రయత్నిస్తే సీఎం కేసీఆర్ గవర్నర్ వ్యవస్థను బద్నాం చేస్తున్నారని మండిపడ్డారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంపై ఎవరికీ అ భ్యంతరం లేదని, కమిటీలు, ఉత్తర్వుల పేరిట కాలయాపన చేసి ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకు ప్రయత్నిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# హైదరాబాద్ నలుదిశలా మెట్రో విస్తరణ

ప్రముఖ మెట్రో నగరాలన్నింటిలోనూ ఎయిర్‌పోర్టుకు మెట్రో సౌకర్యం అందుబాటులో ఉంది. అలాగే హైదరాబాద్ నగరంలోని ఏ మూల నుంచైనా శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకునేలా మెట్రోరైలు అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావుఅంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఎయిర్‌పోర్టు మెట్రో ఎక్స్‌ప్రెస్ కారిడార్‌కు పచ్చజెండా ఊపారు. హైదరాబాద్ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఔటర్ రింగ్ రోడ్ చుట్టూ మెట్రోను విస్తరించనున్నట్లు మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి ప్రకటించారు. రూ.69వేలకోట్లతో హైదరాబాద్ నలుదిశలా మెట్రో విస్తరణకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నేతృత్వంలో జరిగిన కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో మెట్రో ఎండీ మాట్లాడుతూ.. పటాన్ చెరువు నుంచి నార్సింగ్ వరకు 22 కిలోమీటర్ల మేర మెట్రో కారిడార్, తుక్కుగూడ, బొంగులూరు, పెద్ద అంబర్‌పేట వరకు 40 కిలోమీటర్లు మెట్రో కారిడార్ నిర్మించనున్నట్లు తెలిపారు. మేడ్చల్ నుంచి పటాన్‌చెరు వరకు 29 కిలోమీటర్లు, తార్నాక నుంచి ఈసీఐఎల్ వరకు ఎనిమిది కిలోమీటర్లు, ఎల్బీనగర్ నుంచి పెద్ద అంబర్‌పేట వరకు మెట్రో కారిడార్ విస్తరించనున్నట్లు పేర్కొన్నారు.





హైదరాబాద్ జనాభా రెండు కోట్లు దాటినా ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్తు ప్రణాళికను రూపొందించిందని ఎన్వీఎస్ రెడ్డి చెప్పారు. మెట్రో రైలు విస్తరణతో నగరవాసులు సాఫీగా రాకపోకలు సాగించేందుకు వీలు కలుగుతుందని అన్నారు. కోర్ సిటీతోపాటు ఔటర్ రింగురోడ్డు చుట్టూ, నగరానికి 40-50 కిలోమీటర్ల దాకా అత్యంత మెరుగైన ప్రజారవాణా వ్యవస్థ అందుబాటులోకి వస్తుందని చెప్పారు. నగరం శరవేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో సీఎం కేసీఆర్ ఎంతో దూరదృష్టితో ఈ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. దశలవారీగా ఆయా మెట్రో మార్గాల్లో పనులు చేపట్టి అందుబాటులోకి తీసుకురానున్నామని తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీ తర్వాత అత్యధికంగా మెట్రో రైల్ నెట్‌వర్క్‌ను విస్తరించేలా ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. మొత్తం 415 కి.మీ పొడవుతో 186 మెట్రో స్టేషన్లతో నగరం నలుమూలలా ప్రజలకు మెట్రో ప్రయాణ సాధనంగా ఉంటుందని అన్నారు. ఇప్పటికే మొదటి దశలో 69 కి.మీ మెట్రో మార్గం అందుబాటులో ఉండగా, మిగిలిన మెట్రో మార్గాన్ని మూడు నాలుగేండ్లలో రూ.69,100 కోట్లతో నిర్మించేందుకు ప్రాథమికంగా అంచనాలను సిద్ధం చేశామని చెప్పారు. మొదటి దశలో చేపట్టిన 69 కి.మీ మెట్రో మార్గంతో నగరంలో చాలా వరకు ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం లభించింది. అదే తరహాలో మరిన్ని మార్గాల్లో మెట్రోను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మెట్రో ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది. ఒకవేళ కేంద్రం నుంచి ఆర్థిక సాయం రాకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే ప్రతిపాదించిన మెట్రో మార్గాలను ప్రాధాన్యతా క్రమంలో చేపడుతామని మంత్రి కేటీఆర్ సైతం వెల్లడించారన్నారు. ప్రభుత్వం ఆదేశించినట్లుగా మెట్రో మార్గాలను నగరంలో నలుమూలలా విస్తరించేందుకు ఆ మార్గాల్లో అధ్యయనం చేయడంతో పాటు డీపీఆర్‌లను సిద్ధం చేస్తామని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. మొత్తం 415 కి.మీ మెట్రో మార్గాన్ని హైదరాబాద్ నలుమూలలా నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇందుకోసం సుమారు రూ.69100 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశామని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.



# ప్రజా గాయకుడు గద్దర్ ఇకలేరు

ప్రముఖ విప్లవ కవి, ప్రజాగాయకుడు గద్దర్ కన్నుమూశారు. గత కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన అపోలో హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని గద్దర్ కుమారుడు సూర్యం అధికారికంగా వెల్లడించారు. రెండు రోజులక్రితమే ఆపరేషన్ సక్సెస్ అయ్యిందని వైద్యులు ప్రకటించారు. అంతలోనే ఈ విషాదవార్త వినాల్సి వచ్చింది. కాగా గద్దర్ అసలు పేరు విఠల్ రావు. అందరికీ గద్దర్‌గా సుపరిచితులైన ఆయన అసలు పేరు గుమ్మడి విఠల్ రావు. మెదక్ జిల్లాలోని తూప్రాన్ గ్రామంలో గద్దర్ దళిత కుటుంబంలో ఆయన జన్మించారు. తల్లి పేరు లచ్చుమ్మ, తండ్రిపేరు శేషయ్య. నిజామాబాదు జిల్లా మహబూబ్‌నగర్, హైదరాబాద్‌లో విద్యభ్యాసం పూర్తి చేశారు. 1969 తెలంగాణ ఉద్యమంలో గద్దర్ చురుగ్గా పాల్గొన్నారు. ఉద్యమ సమయంలో ఊరురా తిరిగి ప్రచారం చేశారు. ఇందుకోసం ఆయన బుర్రకథను ఎంచుకున్నారు. ఆయన ప్రదర్శనను చూసిన సినిమా దర్శకులు బి.నరసింగరావు భగత్ సింగ్ జయంతి రోజున ఒక ప్రదర్శనకు అవకాశమిచ్చారు. ఆ తర్వాత ప్రతి ఆదివారం ఆయన తన ప్రదర్శనలు ఇచ్చేవారు. 1971లో బి.నరసింగరావు ప్రోత్సాహంతో మొదటి పాట ఆపర రిక్షా పాట రాశారు. ఆయన మొదటి ఆల్బం పేరు గద్దర్. ఇదే ఆయన పేరుగా స్థిరపడింది.

# తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఫ్లోరిడా ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు

తెలంగాణలో ప్రతియేటా ఘనంగా నిర్వహించే బోనాల పండుగ ఇప్పుడు ఖండాంతరాలకు వ్యాపించింది. అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలో తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఫ్లోరిడా ఆధ్వర్యంలో బోనాలు ఘనంగా జరిగాయి. తంపా, ఫ్లోరిడాలో తెలంగాణ నుంచి వచ్చి స్థిరపడిన ఎన్ఆర్ఐలు భక్తి శ్రద్ధలతో ఈ పండుగను జరుపుకున్నారు. ఇక నుంచి ప్రతి యేటా బోనాల పండుగను ఘనంగా జరుపుకుంటామని టిజిఎఫ్ఎల్ సభ్యులు తెలిపారు. ఈ వేడుకల్లో తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఫ్లోరిడా (టిజిఎఫ్ఎల్) చైర్మన్ చందు తల్లా, వైస్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్, మోహిత్ కర్పూరం, ప్రెసిడెంట్ అనిల్ బంధరం , వైస్ ప్రెసి డెంట్ వెంకట్ కంచర్ల , మహేష్ అడపా ,ఆశ్రీన్ రెడ్డి , శివరాజ్ ఓడపల్లి , శ్రవణ్ మొగుడం పల్లి, లతారెడ్డి, స్వాతి తక్కళ్లపల్లి , లింగారెడ్డి, జనార్దన్, సత్య గుజ్జ, నారాయణ చీరాల, రవి వుమ్మగోని, వనం వెంకటేశ్వరరెడ్డి, ఉదయ్ బస్వోజు, ఆశిష్ గట్టు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు డ్యాన్సులతో హోరెత్తించారు. దీంతో బోనం సంప్రదాయం అటు అమెరికా వాసులను కూడా ఆకట్టుకుంది. ఈ బోనాల వేడుకులకు విచ్చేసిన భక్తులకు రుచికరమైన తెలంగాణ వంటకాలతో విందును ఏర్పాటు చేశారు. దాదాపుగా 700ల మంది ఈ బోనాల్లో పాల్గొన్నట్టు టిజిఎఫ్ఎల్ సంఘం తెలిపింది.





### న్యూజెర్సీలో ఘనంగా బోనాల జాతర

బోనాల జాతరను అగ్రరాజ్యం అమెరికాలోనూ ప్రవాసీయులు తొలిసారి ఘనంగా నిర్వహించుకున్నారు. మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ ((మాట), సాయి దత్త పీఠం, శ్రీ శివ విష్ణు దేవాలయం సంయుక్త ఆధ్వర్యంలో న్యూజెర్సీలో బోనాల జాతరను నిర్వహించారు. హైదరాబాద్ లాల్‌దర్వాజ లష్కర్ బోనాలను మరిపించేలా, న్యూజెర్సీ రాష్ట్రంలోని ఎడిసన్‌లో పోతురాజు నృత్యాలతో అట్టహాసంగా వేడుక జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ప్రవాసులు భారీ సంఖ్య లో పాల్గొని పూజలు నిర్వహించారు. ఎడిసన్ ప్రాంతంలోని తెలుగు ఆడపడుచులు బోనమెత్తారు. అమ్మ వారిని మేళతాళలతో ఘనంగా స్వాగతించి, పూజలు సమర్పించి, తెలంగాణ -అమెరికా ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ప్రార్థించారు. సాయిదత్తపీఠం చైర్మన్ రఘుశర్మ, శంకరమంచి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఏటీఏ అధ్యక్షుడు శ్రీనివాస గనగోని అందరికీ బోనాల శుభాకాంక్షలు తెలిపారు. అమెరికాలో తొలిసారిగా బోనాలు ఘనంగా నిర్వహించుకోవడం సంతృప్తిని కలిగించిందన్నారు. మున్ముందు ఇలాంటి కార్యక్రమాలు చేయబోతున్నట్టు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కిరణ్ దుద్దగి, విజయ్ భాసర్ కలాల్, శ్రీధర్ గుడాల, దాము గేదెల, జైదీప్ రెడ్డి, కృష్ణశ్రీ గంధం, మహేందర్ నరలా, వెంకీ మస్తీ, కృష్ణ సిద్ధదా, రంగారావు మాడిశెట్టి, గిరిజా మాదాసి, మహిపాల్ రెడ్డి, రాకేష్ కస్తూరి, ప్రభాకర్, పూర్ణ, శేష గిరిరావు, శిరీష గుండపనేని, రఘు మడుపోజు, దీపక్ కట్టా, సురేష్ ఖజానా , అశోక్ చింతకుంట, మాధవి సోలేటి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఐ టీడీపీ ఐర్లాండ్ ఆధ్వర్యంలో మేధోమథన సదస్సు

ఎన్ఆర్ఐ టీడీపీ ఐర్లాండ్ విభాగంలో ఆధ్వర్యంలో మేథోమథన సదస్సును ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లడం, చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేయడంలో ఎన్ఆర్ఐల పాత్ర గురించి చర్చించారు. ముఖ్య అతిథిగా టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం అధిపతి రవి వేమూరు మాట్లాడుతూ యూరప్ వ్యాప్తంగా ఎన్ఆర్ఐ టీడీపీని బలోపేతం చేయటం, ఎన్ఆర్ఐ సేవలను వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఎలా వినియోగించుకోబోతుందనే విషయాలను గురించి వివరించారు. పార్టీలో ఎన్ఆర్ఐల పాత్రతో పాటు, అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి కార్యక్రమాల్లో వారి భాగస్వామ్యాన్ని వివరించారు.

డాక్టర్ కిషోర్ బాబు చలసాని మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి ఐర్లాండ్ బృందం చేస్తున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. యూరప్ దేశాలైన ఐర్లాండ్, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్, డెన్మార్క్, నార్వే, బెల్జియం, స్వీడన్, మాల్టా, ఇటలీ, ఫిన్లాండ్, హంగేరి తదితర మిత్ర దేశాలతో సమన్వయం చేసుకుంటూ యువగళం కార్యక్రమానికి, వాలంటీర్లకు ఉడతాభక్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నాయని తెలిపారు. యూరప్‌లోని వివిధ దేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐ టీడీపీతో కలిసి తాము చేపట్టబోతున్న కార్యక్రమాల గురించి వివరించారు. 2024లో చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేసేందుకు శక్తివంచన లేకుండా అహర్నిశలు కష్టపడతామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎక్కువ మంది ఎన్ఆర్ఐ టీడీపీ సభ్యులు భారత్‌కు వెళ్లి తమ వంతు సాయం చేయాలన్నారు.



ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ టీడీపీ ఐర్లాండ్ తరపున అధ్యక్షులు భారత్ భాష్యం, ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సభ్యులు, అధికార ప్రతినిధులు ,అధిక సంఖ్యలో అభిమానులు హాజరయ్యారు.

# మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:13 August: 2023 Issue: 3

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna
M Venkat Rao

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44


# లండన్‌లో తాల్ క్రికెట్ పోటీలు...



తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్) ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే తాల్ ప్రీమియర్ లీగ్ (టిపిఎల్) క్రికెట్ టోర్నమెంట్‌ను ఈ సంవత్సరం కూడా విజయవంతంగా నిర్వహించింది. ఫైనల్ మ్యాచ్ "డీజే వారియర్స్", "కూల్ క్రూయిజర్స్" జట్ల మధ్య ఉత్కంఠ భరితంగా జరగగా మూడవ స్థానం కోసం "వైజాగ్ బ్లూస్' వర్సెస్ "సూపర్ స్టార్స్" జట్ల మధ్య హెూరాహెూరీగా మ్యాచ్ జరిగింది.

క్రీడలు మరియు ప్రత్యేకించి క్రికెట్‌లో మహిళలను ప్రోత్సహించడానికి 'తాల్' నిర్వహించిన ప్రత్యేక తెలుగు మహిళల క్రికెట్ మ్యాచ్ ఈ సంవత్సరం ప్రత్యేకం. ఐటీ ట్రీ వారియర్స్ - గెలాక్సీ గర్ల్స్ పేరుతో రెండు మహిళా క్రికెట్ జట్లు ఆడాయి, అందులో గెలాక్సీ గర్ల్స్ మ్యాచ్ గెలిచింది. మహిళలు, పిల్లలు, వృద్ధులతో సహా 300 మందికి పైగా ప్రజలు ఈ అద్భుతమైన కార్యక్రమానికి హాజరయ్యారు. పిల్లలకు, పెద్దలకు ఆటలు, వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. తోటి తెలుగు కుటుంబాలతో కలిసి వినోదంతో నిండిన రోజును ఆస్వాదించారు. భారతదేశం, బ్రిటన్ రెండింటి జాతీయ గీతాలతో ఈవెంట్ ప్రారంభమైంది.

'తాల్' చైర్మన్ భారతి కందుకూరి, ముఖ్య అతిథిగా హాజరైన ఇంగ్లాండ్ ఫస్ట్ క్లాస్ మాజీ క్రికెటర్ సాజిద్ ఇక్బాల్ మహమూద్, ప్రత్యేక అతిథులు, హౌన్స్‌లో బరో మేయర్, అఫ్జల్ కియాని, స్లో బోరో డిప్యూటీ మేయర్ బల్వీందర్ ఎస్ ధిల్లాన్, కౌన్సిలర్ చంద్ర మువ్వల, కౌన్సిలర్ ఆదేశ్ స్పర్మహాన్, తాల్ స్పాన్సర్ "ఫ్రీడమ్ సర్కిల్"కు చెందిన గౌతమ్ తదితరులకు స్వాగతం పలికారు. టిపిఎల్ 2023కి మద్దతు ఇచ్చినందుకు స్పాన్సర్ "ప్రైమ్ నార్త్ ఓవర్సీస్" ధనంజయని ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

'తాల్' 15 సంవత్సరాల క్రితం 2008లో లండన్‌లో తాల్ క్రికెట్ లీగ్‌ని ప్రారంభించిందని, 2012లో తాల్ ప్రీమియర్ లీగ్‌గా ఐపిఎల్ ఫార్మాట్‌లో రూపాంతరం చెందిన విషయాన్ని గుర్తు చేశారు. యూకే అంతటా అనేక తెలుగు కుటుంబాలను కలుపుతూ యూరోప్‌లో కమ్యూనిటీ సంస్థచే నిర్వహించబడుతున్న అతిపెద్ద టీ20 క్రికెట్ లీగ్‌గా అవతరించిందని భారతి కందుకూరి తెలియజేసారు. ఈ పోటీలను సమన్వయంతో సమయస్ఫూర్తితో విజయవంతంగా నిర్వహించినందుకు 'తాల్' ట్రస్టీ (క్రీడలు) అనితా నోములను ప్రశంసించారు. తాల్ సలహాదారులు, తాల్ సబ్‌కమిటీతో పాటు ట్రస్టీలు, రవీందర్ రెడ్డి గుమ్మకొండ, గిరిధర్ పుట్లూరు, అనిల్ అనంతుల, కిషోర్ కస్తూరిలకు కూడా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

పోస్ట్ మ్యాచ్ ప్రజెంటేషన్‌లో తాల్ స్పోర్ట్స్ ట్రస్టీ అనిత నోముల మాట్లాడుతూ ఈ సంవత్సరం 10 జట్లు 14 వారాల పాటు ఆడినట్లు, 140 మంది ఆటగాళ్లు 51 మ్యాచ్‌లు పూర్తి క్రీడా నైపుణ్యంతో మరియు ఆటలలో గొప్ప నాణ్యతతో ఆడారని అన్నారు.

ఈ పోటలో ప్రైమ్ నార్త్ టిపిఎల్ 2023 ఛాంపియన్స్‌గా నిలిచింది. రన్నర్ అప్‌గా డీజే వారియర్స్ నిలిచింది. 3వ స్థానం వైజాగ్ బ్లూస్‌కు లభించింది. మ్యాన్ ఆఫ్ ద సిరీస్: వైజాగ్ బ్లూస్‌కు చెందిన శ్రీధర్ గిరిమాజీ, ఉత్తమ బౌలర్: వైజాగ్ బ్లూస్‌కు చెందిన శ్రీధర్ గిరిమాజీ (21 వికెట్లు), బెస్ట్ బ్యాట్స్‌మెన్: డీజే వారియర్స్‌కు చెందిన పవన్ కుమార్ చెసేటి (274 పరుగులు)











# అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి ఆసక్తి చూపిస్తున్న భారత సంతతి ప్రముఖులు

అమెరికాలో వచ్చే ఏడాది జరగనున్న అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి అప్పుడే అమెరికాలో రాజకీయాలు వేడెక్కుతు న్నాయి. ఆశావహులంతా అధ్యక్ష బరిలో నిలిచేందుకు సిద్ధమవుతున్నారు. తాజాగా ఈ అధ్యక్ష ఎన్నికల బరిలోకి మరో భారత సంతతి వ్యక్తి చేరారు. వ్యాపారవేత్త శివ అయ్యాదురై(59) తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయ నున్నట్లు ప్రకటించారు. ముంబైలో జన్మించిన ఆయన, 1970లో తన తల్లిదండ్రులతో సహా అమెరికాకు వలస వెళ్లి పాటెర్‌సన్‌లో స్థిరపడ్డారు. దేశంలో రెండు పక్షాల రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయాలను కుంటున్నట్లు ఆయన తన ప్రచార వెబ్‌సైట్‌లో తెలిపారు.



భారతీయ అమెరికన్ ఇంజినీర్ హర్షవర్ధన్ సింగ్ 2024 అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయనున్నట్టు ఇప్పటికే వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆయన తన అభ్యర్థిత్వాన్ని ఫెడరల్ ఎలక్షన్ కమిషన్ వద్ద నమోదు చేసుకున్నారు. ఇప్పటికే ఇద్దరు భారతీయ అమెరికన్లు నిక్కీ హేలీ (51), వివేక్ రామస్వామి(37) ఎన్నికల్లో పోటీ చేయనున్న విషయం తెలిసిందే. రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ పడునుండగా.. అదే పార్టీకి చెందిన మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. దీంతో అధ్యక్ష పదవికి పోటీ చేసే అభ్యర్థుల విషయంలో రిపబ్లికన్లలో తీవ్ర పోటీ నెలకుంది. ఆ పార్టీ అభ్యర్థిగా పోటీలో ఎవరు ఉండాలో వచ్చే ఏడాది జులై 15 నుంచి 18 వరకూ విస్కాన్సిన్‌లో జరగబోయే రిపబ్లికన్ల జాతీయ సదస్సులో నిర్ణయించనున్నారు.









'న్యూజెర్సీ రిపబ్లికన్ పార్టీ కన్జర్వేటివ్ విభాగం పునరుద్ధరణకు పనిచేసిన రిపబ్లికన్ వాది.. అమెరికా మొట్టమొదటి సంప్రదాయవాది.. గత కొన్ని సంవత్సరాలుగా సంభవించిన మార్పులను తిప్పికొట్టి, అమెరికన్ విలువలను పునరుద్ధరించ డానికి మాకు బలమైన నాయకత్వం అవసరం.. అందుకే 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున నామినేషన్ వేయాలని నేను నిర్ణయించుకున్నాను' అని హర్షవర్ధన్ సింగ్ ట్విట్టర్‌లో మూడు నిమిషాల వీడియోను షేర్ చేశారు. ఇక, సింగ్ తనను తాను 'ఏకైక ప్యూర్‌బ్లడ్ అభ్యర్థి'గా అభివర్ణించుకున్నారు ఎందుకంటే తాను కోవిడ్ టీకాలకు లొంగలేదు అని ఆయన వ్యాఖ్యానించారు. ఇక, 2017, 2021లో న్యూజెర్సీ గవర్నర్‌గా రిపబ్లికన్ ప్రైమరీ.. 2018లో హౌస్ సీటు, 2020లో సెనేట్‌కు పోటీచేసినా రిపబ్లికన్ పార్టీ నామినేషన్ గెలుచుకోవడంలో విఫలమయ్యారు. గవర్నర్ పదవి కోసం జాక్ సియాట్రేల్లితోనూ పోటీపడినా మూడో స్థానంలో నిలిచారు. ఇప్పటికే ప్రచారాన్ని కూడా ప్రారంభిం చిన ఆయన మీడియాకు ఇంటర్వ్యూలు కూడా ఇస్తున్నారు.


మరోవైపు వివేక్ రామస్వామి తనలోని కళను బయటపెట్టడం ద్వారా అధ్యక్ష పదవికి తాను తీవ్రమైన పోటీదారుణ్ణి మాత్రమే కాకుండా ప్రతిభ వున్న వ్యక్తి అని నిరూపించాడు. 37 ఏళ్ల వివేక్ హర్వర్డ్ కాలేజ్, యేల్ లా స్కూల్‌లో తన అండర్ గ్రాడ్యుయేట్ రోజులలో ఫ్రీ స్టైలింగ్ నైపుణ్యాలను ప్రదర్శిస్తే వేదికపై "డా వెక్" అని తనను పిలిచేవారని వెల్లడించారు. ర్యాపర్‌గా కెరీర్ ప్రారంభించనప్పటికీ. ఆయన విజయవంత మైన పెట్టుబడిదారుడిగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చు కున్నారు. ఈ క్రమంలో బయోఫార్మాస్యూటికల్ కంపెనీ రోవాంట్ సైన్సెస్‌ను స్థాపించాడు. రాజకీయాల్లోనూ సత్తా చాటాలని భావిస్తోన్న వివేక్‌కు ఇటీవలి సర్వేలు కూడా అనుకూలంగా వస్తున్నాయి.

నిక్కీహేలీ కూడా ఇప్పటికే తన అభ్యర్థిత్వానికి మద్దతుగా ప్రచారాన్ని ప్రారంభించింది. ఏదీ ఏమైనా భారత సంతతి వ్యక్తులు అధ్యక్ష పదవికి పోటీపడటంపై పలువురు భారతీయుల్లో ఆసక్తి నెలకొంది.

---

## ఆటా 18వ కన్వెన్షన్ కన్వీనర్‌గా కిరణ్ పాశం

అమెరికా తెలుగు సంఘం (ఆటా) 18వ కాన్ఫరెన్స్, యూత్ కన్వెన్షన్ జార్జియా రాష్ట్రంలోని అట్లాంటాలో నిర్వహించనున్నారు. అట్లాంటాలో ఆటా 18వ కన్వెన్షన్ జరపాలని గత మే 6న డాలస్ లో నిర్వహించిన బోర్డు సమావేశంలోనే పాలకమండలి సభ్యులు నిర్ణయించారు. వచ్చే సంవత్సరం 2024 జూన్ 7, 8, 9 తేదీలలో మూడోసారి అట్లాంటాలో ఆటా కన్వెన్షన్ నిర్వహిస్తున్నట్లు అయ్యింది. ఆటా చరిత్రలో రెండవ మహిళా అధ్యక్షురాలు మధు బొమ్మినేని అధ్యక్షతన, కిరణ్ పాశం కాన్ఫరెన్స్ కన్వీనర్‌గా, సాయి సుధిని నేషనల్ కో ఆర్డినేటర్‌గా, శ్రీధర్ తిరుపతి కాన్ఫరెన్స్ కో ఆర్డినేటర్‌గా, అనీల్ బొద్దిరెడ్డి కాన్ఫరెన్స్ డైరెక్టర్ గా జార్జియా వరల్డ్ కాంగ్రెస్ సెంటర్‌లో ఘనంగా ఆటా కన్వెన్షన్ నిర్వహిస్తారని అధికారికంగా ప్రకటించారు. గతంలో కూడా 2000, 2012 సంవత్సరాలలో ఆటా కన్వెన్షన్ అట్లాంటాలో విజయవంతంగా నిర్వహించిన సంగతి అందరికి తెలిసిందే.











# పదవికే విరామం ... సేవ నిర్విరామం..




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) అధ్యక్ష పదవీకాలం ఇటీవలనే పూర్తి చేసుకున్న అంజయ్య చౌదరి లావు తన సేవలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయని తెలిపారు. తాను రెండేళ్ళ క్రితం తానా అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు ఎన్నో సవాళ్ళు నా ఎదుట ఉన్నాయి. అది కోవిడ్ మహమ్మారి గుప్పెటి నుండి మెల్లగా ప్రపంచం కోలుకుంటున్న వేళ. ఆ సవాళ్ళని ఒక్కొక్కటిగా అధిగమించి, అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు సాగుతూ తానా చరిత్రలో గతంలో ఎన్నడూ లేనంత ఎక్కువగా సేవ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఈ రెండేళ్ళలో చేయగలగడం మా కార్యవర్గ బృందం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన చెప్పారు. తానా అనేది నా కుటుంబంలో ఒక భాగమే కాదు తానానే నా కుటుంబం అని ఎప్పుడూ గర్వంగా చెప్పుకుంటాను.

2021-23 కార్యవర్గం తన పని తీరుతో అన్ని విభాగాల్లోనూ తానా చరిత్రలో ఎన్నడూ లేనంత స్థాయిలో అటు రాసి పరంగానూ ఇటు వాసి పరంగానూ కొనియాడదగ్గ స్థాయిలో కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. తానాలో గత 44 సంవత్సరాలుగా 36 వేల మంది సభ్యులు చేరగా, కేవలం గత రెండేళ్ళ కాలంలో (2021-23) మరో 36 వేల మంది జీవితకాల సభ్యులు అదనంగా చేరి తానా బలాన్ని రెట్టింపు చేసి మొత్తం 72 వేల జీవితకాల సభ్యులతో అంతర్జాతీయంగా అతి పెద్ద ఎన్నారై తెలుగు సంస్థగా ఆవిర్భవించడం ఒక గర్వకారణం. పది వేల డాలర్లు తానా ఫౌండేషన్ కార్యక్రమాలకు డొనేషన్ ఇవ్వడం ద్వారా ఫౌండేషన్ దోనార్లు గా శాశ్వత సభ్యత్వం పొందిన వారి సంఖ్య గత 44 ఏళ్ళుగా 62 మంది ఉండగా అది గత రెండేళ్ళలో మరొక 132 మంది అదనంగా చేరడం తానాపై తెలుగు వారికి పెరిగిన నమ్మకానికి, ప్రేమకు నిదర్శనం. మొత్తంగా జీవిత కాల సభ్యులు మరియు శాశ్వత ఫౌండేషన్ దోనార్ల ద్వారా 4 మిలియన్ డాలర్ల ఆదాయం తానా కార్యక్రమాలకు సమకూరడం తానా చరిత్రలో ఒక గొప్ప మైలురాయి.

ఈ రెండేళ్ళకాలంలో ఎన్నో కార్యక్రమాలను చేశాము. శంకర నేత్రాలయ, రోటరీ క్లబ్ వారి సౌజన్యంతో లక్షల మందికి కంటి పరీక్షలు చేయించి వేల మందికి కాటరాక్ట్ ఆపరేషన్లు చేయించడం, కళ్ళజోళ్ళు ఇవ్వడం జరిగింది. దీనిని మరో స్థాయికి తీసుకెళ్తూ 50 క్యాంపులు చేయాలన్న లక్ష్యాన్ని దాటి ఈ రెండేళ్ల క్యాలంలో 80కి పైగా కాంపులు నిర్వహించామంటే మా బృందం యొక్క పని తీరుని ఎంత కొనియాడినా తక్కువే. కాన్సర్ మహమ్మారిని రూపుమాపే ప్రయత్నంలో భాగంగా గ్రేస్ ఫౌండేషన్ మరియు బసవతారకం ఇండో-అమెరికన్ కాన్సర్ ఆసుపత్రి ద్వారా కాన్సర్ కాంపులు సమర్థవంతంగా నిర్వహించి 100 కాన్సర్ కాంపులు నిర్వహించాలన్న లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. అలాగే కాన్సర్ చికిత్సకు అవగాహన కల్పించే క్రమంలో భాగంగా తానా తరపున బసవతారకం ఇండో-అమెరికన్ కాన్సర్ ఆసుపత్రికి కోటి రూపాయల విరాళం సమకూర్చడం జరిగింది. చదువుకోలేని విద్యార్థులు దాదాపు 1800 మందికి తానా "చేయూత" కార్యక్రమం ద్వారా భారత దేశంలోను, అమెరికాలోను స్కాలర్‌షిప్స్ మంజూరు చేయడం జరిగింది. తానా "ఆదరణ" మరియు "తోడ్పాటు" కార్యక్రమాల ద్వారా దివ్యాంగులకు సైకిళ్ళు, మూడు చక్రాల బళ్ళు, బాలికలకు సైకిళ్ళు, లాప్‌టాప్‌లు ఇవ్వగా, తానా "అన్నపూర్ణ" ద్వారా విజయవాడ, గుంటూరు, తెనాలి గవర్నమెంటు హాస్పిటళ్ళ దగ్గర రోగులకు ప్రతి రోజూ 600 మందికి పైగా అన్నదానం చేయడం జరుగుతుంది. అలాగే తానా "ఆరుణ్య" ద్వారా బధిర, మూగ ఇబ్బందులున్న 5 ఏళ్ళ లోపు చిన్నారులకు ప్రభుత్వ సంస్థల సహకారంతో ఆపరేషన్లు చేయించడం జరిగింది. తానా ఫౌండేషన్ కార్యకలాపాల్లో భాగంగా మిలియన్ డాలర్లతో తెలుగు రాష్ట్రాల్లోని ఎన్నో ప్రాంతాల్లో శాశ్వత గ్రంథాలయాలు, కమ్యూనిటీ సెంటర్‌లు, డిజిటల్ క్లాస్ రూములు, మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరిగింది. తానా "చైతన్య స్రవంతి"లో భాగంగా ఇరు తెలుగు రాష్ట్రాల్లో సాంస్కృతిక కళోత్సవాలు, మరుగున పడిన కళలను ప్రోత్సహిస్తూ, కళాకారులను గౌరవిస్తూ 40 రోజుల పాటు నిరంతరాయంగా 110 కార్యక్రమాలు నిర్వహించడం ఒక గొప్ప భాగ్యం. తొలిసారిగా 5 దక్షిణ భారత రాష్ట్రాల నుండి విచ్చేసిన దివ్యాంగులకు "వీల్ చైర్స్" టోర్నమెంటును వైజాగ్ గీతం యూనివర్సిటీలో నిర్వహించడం జరిగింది. తానా "కళారాధన" పేరిట తెలుగు సినీపరిశ్రమకు చెందిన ముఖ్య కళాకారులను సన్మానించుకోవడం జరిగింది. రైతుల కోసం పవర్ స్ప్రేయర్‌లు, రక్షణ పరికరాలు, "రైతుకోసం" కార్యక్రమాలు కృష్ణా జిల్లా పాల సంఘం సహకారంతో నిర్వహించడం జరిగింది. తానా చరిత్రలోనే నభూతో అన్న రీతిలో 3 మిలియన్ డాలర్లతో ఎన్నో వినూత్న కార్యక్రమాలతో ఈసారి "చైతన్య స్రవంతి" కార్యక్రమాలు జరిగాయి.

తానా అత్యవసర విపత్కర విభాగ సంస్థ టీమ్ స్క్వేర్ ద్వారా అమెరికాలో నిర్వహించే కార్యక్రమలు అన్నింటిలోకీ చాలా కీలకమైనది. ఎన్నో ఆశలతో అమెరికా వచ్చే యువతీ యువకులు, వారిని చూడటానికి వచ్చే పెద్ద వయసు తల్లిదండ్రులు అనుకోని కారణాల వల్ల చనిపోవడం జరిగితే వారికి తానా అన్ని విధాలా చేయూతనిస్తూ చనిపోయిన వారి పార్థివ దేహాన్ని సముచిత రీతిలో భారత దేశం చేర వేసే విషయంలో ఎంతో సమర్థవంతంగా పనిచేస్తుంది. ఇటువంటి సమయాల్లో తెలుగు వారే కాక వివిధ రాష్ట్రాలకు చెందిన భారతీయులెందరో ఇటువంటి అత్యవసర పరిస్థితుల్లో అమెరికాలో పోలీసులకంటే ముందు తానా టీమ్ స్క్వేర్ కి ఫోన్ చేయడం తానా సంస్థపై వారికి ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తుంది. దీంతోపాటు పలువురు విద్యార్థులకు కష్టాలు ఎదురైతే వారిని ఆదుకోవడం జరిగింది. 'పాఠశాల' ద్వారా ఎంతోమందికి తెలుగు భాషను నేర్పించడం జరిగింది. అమెరికాలోని రాష్ట్రాలతో పాటు మొత్తం 5 దేశాల్లో అతి తక్కువ ఖర్చుతో అమ్మ భాష శిక్షణకు, పరిరక్షణకు తానా తన వంతు కృషి చేస్తుంది. తానా "కళాశాల" కార్యక్రమం ద్వారా ప్రతి ఏటా దాదాపు 500 మంది బాలికలకు తిరుపతిలోని శ్రీ పద్మావతి విశ్వ విద్యాలయం వారితో ఎంఓయు ద్వారా నృత్యం మరియు సంగీతంలో శిక్షణ ద్వారా అడ్వాన్సుడ్ డిప్లమా వచ్చే అవకాశం కల్పించడం జరుగుతోంది. ప్రతి నెలా చివరి ఆదివారం తానా నిర్వహించే "నెల నెలా తెలుగు వెన్నెల" అనే వినూత్న సాహిత్య కార్యక్రమం తానా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో ఒక కలికితురాయి. 'సిరివెన్నెల సమగ్ర సాహిత్యం" పేరిట వారి సినీ గేయమాలికలను 6 భాగాలను ముద్రించడం జరిగింది. ప్రతి నెల రెండవ శనివారం "తెలుగు సాంస్కృతిక సిరులు" కార్యక్రమం పేరిట కళాకారులను ప్రోత్సహించడం జరుగుతుంది.

తానా ఫౌండేషన్ తరపున "భూమి భారతి దేశీ విత్త కేంద్రం" గుంటూరు జిల్లా, కొల్లిపర మండలం, అత్తోట గ్రామంలో జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా 2022 డిసెంబరు 23న సుమారు 3000 మంది చుట్టు పక్క గ్రామాల రైతుల సమక్షంలో మంగళకరంగా ప్రారంభించబడింది.

తానా అధ్యక్ష పదవిలో లేకపోయినా ఎల్లప్పుడూ తాను సమాజసేవ చేస్తుంటానని, అమెరికాలోని తెలుగువారితోపాటు తెలుగు రాష్ట్రాల్లోని పలువురికి నావంతుగా, తానా ద్వారా సేవలందిస్తానని అంజయ్య చౌదరి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# తానా ఫౌండేషన్ కొత్త కార్యవర్గం....ఛైర్మన్‌గా శశికాంత్ వల్లేపల్లి




ఉత్తర అమెరికా తెలుగు సంఘంలో ముఖ్య విభాగమైన ఫౌండేషన్‌కు కొత్త కార్యవర్గం ఎన్నికైంది. ఫౌండేషన్ చైర్మన్‌గా శశికాంత్  వల్లేపల్లి, సెక్రటరీగా విద్యాధర్ గారపాటి, ట్రెజరర్‌గా వినయ్ మద్దినేని, జాయింట్ ట్రెజరర్‌గా కిరణ్ గోగినేని ఎన్నికయ్యారు.

శశికాంత్ వల్లేపల్లి తానాలో మొదటి నుంచి మంచి దాతగా పేరు తెచ్చుకున్నారు. ఎంతోమందికి తానా ద్వారా సహాయాన్ని అందించారు. ఎన్నో ప్రాజెక్టులకు ఆయన ఫండింగ్ కూడా చేస్తున్నారు. 2017 నుంచి తానా ఫౌండేషన్ ట్రస్టీ గా, 2021 నుంచి ఫౌండేషన్ సెక్రటరీ గా చేయూత స్కాలర్షిప్స్, హెల్దీ హెల్దీ గళ్ హెల్దీ ఫ్యూచర్, ఆయుష్ చైల్డ్ హార్ట్ సర్జరీ వంటి వినూత్న సేవాకార్యక్రమాలతో దూసుకెళుతున్న శశికాంత్ మచ్చలేని వ్యక్తి. అంతకు ముందు 2007 నుండి తానా టీం స్క్వేర్, డిజిటల్ పాఠశాలలు, గ్రంథాలయాలు, కాన్ఫరెన్స్ వంటి పలు కార్యక్రమాలకు గుప్త దానాలు చేస్తూ ఇప్పుడు ది మోస్ట్ ఎలిజిబుల్ తానా ఫౌండేషన్ ఛైర్మన్ గా ఎన్నికయ్యారు. అంకితమైన సేవాభావం, అందరితో కలిసిపోయే స్వభావం ఉన్న శశికాంత్ వల్లేపల్లి కాంత్ ఫౌండేషన్ ద్వారా కూడా ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తున్నారు. ఽతానా ఫౌండేషన్ ట్రజరర్‌గా కార్యదర్శిగా కూడా శశికాంత్ వల్లేపల్లి పనిచేశారు.

విద్యా గారపాటి తానాలో కమ్యూనిటీకి సహాయం అందించేవారిలో మొదటిలైన్‌లో ఉండేమనిషి. కమ్యూనిటీకి ఏదైనా సేవ చేయాలన్న సంకల్పంతో తానాలో చేరారు. తానాలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ అటు అమెరికాలోనూ, ఇటు తెలుగు రాష్ట్రాల్లోనివారికి సేవలందిస్తున్నారు. తన సొంత నిధుల నుంచి దాదాపు 75,000,00 డాలర్లను ఆయన ఇంతవరకు సేవా కార్యక్రమాలకు ఖర్చు పెట్టారు. ఇటీవల ఫిలడెల్ఫియాలో జరిగిన తానా మహాసభల్లో 70,000 వాటర్ బాటిళ్ళను అందజేశారు. తెలుగు రాష్ట్రాల్లో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ తో కలిసి తానా ద్వారా క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలను నిర్వహించి ఎంతోమందికి చికిత్సకు సహాయాన్ని అందించారు.  గతంలో తానా పబ్లిసిటీ కమిటీకి ఛైర్మన్‌గా మరియు న్యూజెర్సీ రీజియన్‌కు రీజనల్ కోఆర్డినేటర్‌గా పనిచేశారు.

వినయ్ మద్దినేని తానా ఎగ్జిక్యూటివ్ కమిటీలోనూ, ఇతర కమిటీల్లోనూ పని చేసి అందరి చేత ప్రశంసలు అందుకున్న మనిషి. ప్రస్తుతం ఫౌండేషన్ ట్రస్టీగా ఉన్నారు. మెట్రో అట్లాంటా ప్రాంతంలో చాలా చురుకైన కమ్యూనిటీ నాయకుడు, తెలుగు అసోసియేషన్ ఆఫ్ మెట్రో అట్లాంటా (తామా)కి అధ్యక్షుడిగా, బోర్డు చైర్‌గా కూడా పనిచేశారు. ప్రస్తుతం తానా ఫౌండేషన్‌కి ట్రజరర్‌గా ఆయన ఎన్నికయ్యారు. కిరణ్ గోగినేని కూడా తానాలో వివిధ పదవులను చేపట్టారు. అట్లాంటాకు చెందిన ఆయన 2019-2021 మధ్య తానా ప్రాంతీయ ప్రతినిధిగా సేవలందించారు. మెట్రో అట్లాంటా తెలుగు సంఘం(తామా), ఇండియన్ ఫ్రెండ్స్ ఆఫ్ అట్లాంటా తదితర సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తానా ఫౌండేషన్ సభ్యునిగా ఉన్న ప్రస్తుతం ఫౌండేషన్ జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యారు.



# తానా మహాసభలు విజయవంతం...డోనర్లు, వలంటీర్లకు సత్కారం





ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఫిలడెల్ఫియాలోని పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్‌లో జూలై 7 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించిన తానా 23వ మహాసభలు విజయవంతం అయిన సంగతి తెలిసిందే. అంగరంగ వైభవంగా జరిగిన ఈ మహాసభల విజయవంతానికి కృషి చేసిన వలంటీర్లను, సహాయాన్ని అందించిన డోనర్లను మహాసభల నిర్వాహకులు ఫిలడెల్ఫియాలో జరిగిన ఓ కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. జూలై 30వ తేదీన ఫిలడెల్ఫియాలోని వార్మిన్‌స్టర్‌లో లంచ్ ఆన్ మీటింగ్ పేరుతో జరిగిన ఈ సమావేశంలో తానా నాయకులంతా పాల్గొన్నారు. తానా పూర్వపు అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు మాట్లాడుతూ, మునుపెన్నడూ జరగని రీతిలో తానా మహాసభలు రికార్డు సృష్టించేలా జరిగిందని, అందరి సహకారంతోనే ఈ మహాసభలు విజయవంతమయ్యాయని చెప్పారు. ఇందుకు కృషి చేసిన వలంటీర్లకు, డోనర్లకు, స్పాన్సర్లకు ఆయన ధన్యవాదాలు చెప్పారు.

కాన్ఫరెన్స్ కన్వీనర్ రవి పొట్లూరి మాట్లాడుతూ, ఈ మహాసభల విజయవంతంకోసం ఏర్పాట్కెన కమిటీల సభ్యులు పూర్తి సమయాన్ని కాన్ఫరెన్స్ నిర్వహణకోసం వెచ్చించారని, వారికి, వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు చెప్పారు.

కాన్ఫరెన్స్ చైర్మన్ శ్రీనివాస్ లావు మాట్లాడుతూ కమిటీలన్ని తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా చేయడం వల్లనే ఈ మహాసభలు ఇంత దిగ్విజయాన్ని సాధించాయని చెప్పారు.

కాన్ఫరెన్స్ సెక్రటరీ సతీష్ తుమ్మల మాట్లాడుతూ, కమిటీ సభ్యుల మధ్య పరస్పర సహకారం, కార్యక్రమాలపై మంచి అవగాహనను ఏర్పరుచుకుని ప్లానింగ్ గా కార్యక్రమాలు జరిగేలా చూశారన్నారు.

మిడ్ అట్లాంటిక్ రీజనల్ రిప్రజెంటేటివ్ సునీల్ కోగంటి మాట్లాడుతూ, మిడ్ అట్లాంటిక్‌లో ఉన్న తానా నాయకులతోపాటు, ఇతర చోట్ల ఉన్న తానా సభ్యులంతా వలంటీర్‌గా ఈ మహాసభల విజయవంతానికి సహకారాన్ని అందించి విజయవంతం చేశారన్నారు.

ఈ మహాసభల విజయవంతానికి పాటుపడిన 60 కమిటీలను ఈ కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. అందరికీ మె మోంటోలను బహుకరించారు. ఎన్టీఆర్ శతజయంతి కార్యక్రమంలో భాగంగా చిత్రీకరించిన ఎన్‌బికె వీడియోను ఈ కార్యక్రమంలో ప్రదర్శించారు.

మహాసభలకు డోనర్లుగా వ్యవహరించిన వారికి, స్పాన్సర్లుగా ఉన్న వారిని కూడా ఈ కార్యక్రమంలో భాగంగా వేదికపైకి ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. వె-ుమోంటోలను అందజేశారు. చివరన తానా పూర్వపు కార్యవర్గ సభ్యులను, ప్రస్తుత కార్యవర్గ సభ్యులను కూడా అభినందించి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ నరేన్ కొడాలి, ట్రెజరర్ రాజా కసుకుర్తి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ లక్ష్మి దేవినేని, జనార్దన్ నిమ్మలపూడి, జాయింట్ ట్రెజరర్ సునీల్ పాంత్రా, ఫౌండేషన్ ట్రస్టీలు విద్యాధర్ గారపాటి, శ్రీనివాస్ ఓరుగంటి, సతీష్ మేకా, న్యూ జెర్సీ రీజనల్ కోఆర్డినేటర్ రామకృష్ణ వాసిరెడ్డి, తానా 23వ మహాసభలలో వివిధ కమిటీలలో సేవలందించిన చైర్మన్లు, సభ్యులు పాల్గొన్నారు.

కాగా ఈ మహాసభలకు దాదాపు 18,000మందికిపైగా తెలుగువారు హాజరై విజయవంతం చేసిన సంగతి తెలిసిందే.



## సింగపూర్ తెలుగు సమాజం మాజీ ఉపాధ్యక్షులు శ్రీమతి కమలా నాయుడు కన్నుమూత

సింగపూర్ తెలుగు సమాజం మాజీ ఉపాధ్యక్షులు శ్రీమతి కమలా నాయుడు గారు 10-Aug-2023 మలేషియాలో కన్నుమూశారు.ఆరోజుల్లో వారు సింగపూర్ తెలుగు సమాజం కార్యకలాపాలలో చాలా చురుకుగా పాల్గొనడమే కాకుండా విభిన్న స్థాయి లలో పనిచేసి విశేష సేవలందించారు. ఆమె సింగపూర్‌లోని తెలుగు వారి కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆమె మలేషియాలో ఉంటున్న తరువాత కూడా, వృద్ధాప్యంలో ఉన్నప్పటికీ 2018లో STS ఆవిర్భావ దినోత్సవం మరియు 2019లో జరిగిన శ్రీ శ్రీనివాస కల్యాణోత్సవానికి హాజరయ్యారు మరియు ఆనాటి మధుర స్మృతులను పంచుకొన్నారు. ఆమె ఎల్లప్పుడూ STS కార్యకలాపాల గురించి తెలుసుకోవడానికి ఆసక్తి కనపరిచేవారు. ఆమెకు తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పట్ల విశేష గౌరవం ఉండేది.ఆమె ఇకలేరు అన్నది సింగపూర్‌లోని తెలుగు సమాజానికి తీరని లోటు అన్నారు.

# ఘనంగా సింగపూర్ శ్రీ సాంస్కృతిక కళాసారథి తృతీయ వార్షికోత్సవం



సింగపూర్‌లోని శ్రీ సాంస్కృతిక కళా సారధి తృతీయ వార్షికోత్సవ వేడుకలు అద్వితీయంగా జరుపుకున్నది. 2020 జూలైలో శ్రీ సాంస్కృతిక కళాసారథి ఏర్పాటైంది. నాటి నుంచి ఇప్పటి వరకు వివిధ రంగాలపై 50కు పైగా విలక్షణమైన కార్యక్రమాలు నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇండియా ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ రామ్ మాధవ్, విశిష్ట అతిథిగా ప్రముఖ సినీ గేయ రచయిత, జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, వంశీ వ్యవస్థాపకులు డా వంశీ రామరాజు తదితరులు పాల్గొన్నారు. భారత పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు గారు సంస్థను, నిర్వాహకులను అభినందిస్తూ ప్రత్యేక వీడియో సందేశాన్ని పంపించారు. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా అధ్యక్షులు డాక్టర్ వంగూరి చిట్టెన్ రాజు, ప్రఖ్యాత సినీ రచయిత భువనచంద్ర, పంచ మహా సహస్రావధాని డాక్టర్ మేడసాని మోహన్ కూడా సంస్థ కార్యక్రమాలను కార్యదక్షతను అభినందిస్తూ సందేశాలు పంపించారు. ఈ సందర్భంగా సింగపూరు తెలుగు టీవీ వారి ఆధ్వర్యంలో చిన్నారులతో సింగపూరులో నిర్వహిస్తున్న తెలుగు నీతిపద్యాల ఫోటీ ధారావాహిక మొదటి భాగాన్ని జొన్నవిత్తుల గారు వారి అమృతహస్తాల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు మాట్లాడుతూ, తెలుగు భాషా, భారతీయ సంస్కృతులను నిలబెట్టాలని కంకణ ధారి అయ్యి ప్రపంచంలోని అందరు తెలుగు ప్రముఖులను కలుపుకుంటూ సింగపూరు వేదికగా ఎన్నో అద్భుతమైన కార్యక్రమాల పరంపరను కొనసాగిస్తున్న శ్రీ సాంస్కృతిక కళాసారథి వారి బృందం అందరికీ అభినందనలు తెలియచేసారు. వారు రచించిన 'ఆవకాయ శతకము', 'కోనసీమ శతకములలోని' పద్యాలలో కొన్ని ఆలపించి శ్రోతలను ఉర్రూతలూగించారు. "మైకాష్టకం" అంటూ వారు హాస్యభరితంగా చెప్పిన మైకు గురించిన విషయాలు ఆహ్వానితులందరినీ నవ్వులతో ముంచెత్తింది. అలాగే "తెలుగోళ్ళం తెలుగోళ్ళం పిడుగులతో చెడుగుడాడు పిలగాళ్ళం" అంటూ వారు స్వయంగా రచించి పాడిన పాటకు సభ మొత్తం చప్పట్లతో మారుమ్రోగిపోయింది. ముఖ్య అతిధి డా. రామ్ మాధవ్ ప్రసంగంలో ఒక మంచి దృఢ సంకల్పంతో సంస్థను స్థాపించి, సమాజానికి, భాషకు, సంస్కృతికి సేవచేయాలనే పట్టుదలతో ప్రయత్నం చేస్తున్న శ్రీ సాంస్కృతిక కళాసారథి సంస్థ మరో వందేళ్ళు పాటు ఇలా తెలుగులు విరజిల్లుతూ వృద్ధిచెందాలని ఆశీస్సులు అందించారు. భారతీయత తెలుగుదనము మేళవించిన ఒక మంచి సమాజాన్ని తెలుగు రాష్ట్రాలలో నిలబెట్టాలని అలా నిలబెట్టేలా కృషిచేస్తున్న ఈ శ్రీ సాంస్కృతిక కళాసారథి వంటి సంస్థలు అదే లక్ష్యంతో పనిచెయ్యడం చాలా సంతోషదాయకం అని అన్నారు. సమాజం తన కాళ్ళ మీద తాను నిలబడాలని, తనను తాను నడిపించుకోవడమే భారత ఆత్మనిర్భరత అని అదే సాహిత్యం, కళా రూపాల యొక్క లక్ష్యం కావాలని వివరించారు. కళలు, సాహిత్యం భారతీయ ఆత్మను ప్రతిబింబిస్తాయని, ప్రపంచం ముందు భారతదేశాన్ని ఉన్నతంగా నిలబెడుతుంది అని వ్యాఖ్యానించారు. "భగవంతుని అనుగ్రహంతో, పెద్దల దీవెనలతో, అందరి ప్రోత్సాహ సహకారాలతో, మూడు సంవత్సరాల మా ఈ ప్రయాణంలో మీ అందరి మన్ననలను పొందడం మా సంస్థ యొక్క అదృష్టంగా భావిస్తున్నాము. మా ఈ తృతీయ వార్షికోత్సవ సందర్భంగా అభినందనలు తెలిపిన అతిథులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము" అని సంస్థ అధ్యక్షులు కవుటూరు రత్నకుమార్ తెలిపారు కార్యక్రమం ఆద్యంతం ఎంతో చక్కగా జరిగింది అని, అన్ని సాంస్కృతిక కార్యక్రమాలు అత్యద్భుతంగా ఉన్నాయని పలువురు ప్రశంసించారు.




# లాస్ ఏంజెల్స్‌లో టిటిఎ మీట్ అండ్ గ్రీట్‌కు మంచి స్పందన

తెలంగాణా అమెరికన్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షుడు వంశీ రెడ్డి ఆధ్వర్యంలో లాస్ ఏంజెల్స్‌లో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ ఈవెంట్‌ను విజయవంతమైంది. సంఘం నాయకులలో ఒకరైన అనిల్ ఎర్రబెల్లి పర్యవేక్షణలో టిటిఎ బృందం నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతమైంది, దాదాపు 150 మంది హాజరైన ఈ కార్యక్రమానికి వంశీ రెడ్డి కంచరకుంట్ల, జాతీయ కోఆర్డినేటర్ ప్రదీప్ మెట్టు హాజరయ్యారు. మెంబర్‌షిప్ డ్రైవ్ మరియు మీట్ అండ్ గ్రీట్ నిజంగా తెలుగు సంస్థల మధ్య సమన్వయాన్ని మరియు ఐక్యతను చాటింది. వివిధ స్థానిక మరియు జాతీయ తెలుగు సంస్థల నాయకులు ఒకే తెలుగు కుటుంబంగా తిరుగులేని మద్దతును ప్రదర్శించడానికి చేతులు కలిపారు.

టిటిఎ బోర్డ్, టిటిఎ ఫౌండేషన్ కమిటీ చ్కెర్ సంతోష్ గంటారామ్ నేతృత్వంలో, ప్రదీప్ బొడ్డు, టిటిఎ ఎడ్యుకేషన్ మరియు ట్రైనింగ్ కమిటీ చైర్, శ్రీనివాస్ గాజింగ్, ఆర్‌విపి శ్రీ ప్రసాద్ బొడ్డు, ఆర్‌సి, పక్కా గా ప్లాన్ చేయడంతో కార్యక్రమానికి ఎటువంటి ఇబ్బంది కలగలేదు. 2024 గ్రాండ్ కన్వెన్షన్‌కు మద్దతు కోసం పిలుపునిస్తూ, టిటిఎ సభ్యత్వం యొక్క ప్రయోజనాల గురించి హాజరైన వారికి విలువైన సమాచారం అందించడం ద్వారా ఈవెంట్ ఉద్దేశ్యం ప్రకటితం అయ్యింది. టిటిఎ ప్రెసిడెంట్, వంశీ రెడ్డి కంచరకుంట్ల, సంస్థ యొక్క విభిన్న సామాజిక సేవలు మరియు కార్యక్రమాలను సవివరంగా వివరించారు. అతని శక్తివంతమైన ప్రసంగం తమ సంస్థ ద్వారా జరిగే సేవ ప్రయత్నాలకు చురుకుగా సహకరించడానికి అతిథులందరినీ ప్రేరేపించింది, సంస్థ ప్రణాళికలకు సానుకూలగా సభ్యులను పనిచేసే విధంగా ప్రోత్సహించింది. స్థానిక మరియు జాతీయ సంస్థ నాయకుల నుండి అధిక స్పందన రావడంతో కార్యక్రమం ఉదేశ్యం నెరవేరింది. ఐక్యత మరియు సహకారాన్ని పెంపొందించడంలో ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను ధృవీకరిస్తూ, వంశీరెడ్డి కంచరకుంట్ల అధ్వర్యంలో నిర్వహించే 2024 టిటిఎ మహా సభలకు అండగా నిలవడానికి మరియు మద్దతు ఇవ్వడానికి వారు హృదయపూర్వకంగా తమ సుముఖతను వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వంశీ రెడ్డి మాట్లాడుతూ, అమెరికా, భారతదేశంలోని తెలుగు సమాజానికి సేవ చేయడానికి సమాన మనస్తత్వం ఉన్నవారిని ఒకచోట చేర్చి "తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్" అనే అద్భుతమైన వేదికను రూపొందించినందుకు టిటిఎ వ్యవస్థాపకులు పైళ్ల మల్లా రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. టిటిఎ అడ్వైజరీ కౌన్సిల్ – చ్కెర్, శ్రీ విజయపాల్ రెడ్డి, కో–చ్కెర్ శ్రీ మోహన్ పాటలోల్ల, మరియు మెంబర్ శ్రీ భరత్ మాదాడి వారి మద్దతు మరియు మార్గదర్శకానికి ధన్యవాదాలు తెలిపారు.






# తానా 'మన వారసత్వ సంపద' విజయవంతం

**డాలస్:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం సంస్థ సాహిత్యవిభాగం "తానా ప్రపంచ సాహిత్యవేదిక" నెల నెలా తెలుగు వెలుగులో భాగంగా ప్రతి నెలా ఆఖరి ఆదివారం అంతర్జాలం వేదికగా సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అంతర్జాతీయస్థాయిలో నిర్వహించే ఈ కార్యక్రమ పరంపరలో జులై 30 ఎందరో మహానుభావుల వారసులు పాల్గొన్న "మన వారసత్వ సంపద" అనే సాహిత్య సమావేశం విజయవంతంగా ముగిసింది. తానా అధ్యక్షుడు నిరంజన్ శృంగవరపు మన తెలుగు సాహిత్యాన్ని పరిపుష్టం చేసిన ఇంతమంది పండితుల వారసులను ఒకే వేదికపైకి తీసుకురావడం తానా చరిత్రలో ఓ మైలురాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశిష్ట అతిథులందరికీ స్వాగతం పలికారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా విభిన్న సాహిత్య అంశాలపై అంతర్జాలం వేదికగా జరిపే ఈ సమావేశం ఎంతో విశిష్టమైందన్నారు. కట్టడాలు, పట్టణాలు కూలిపోవచ్చు గానీ వీరు సృష్టించిన సాహిత్యం మాత్రం అజరామరమైనదని తానా ప్రపంచసాహిత్యవేదిక సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ కొనియాడారు. తానా ప్రపంచ సాహిత్యవేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ.. 'వెయ్యేళ్ళ తెలుగు సాహిత్య చరిత్రలో మన తెలుగు భాష, సాహిత్యాలను తమ కలాలతో, గళాలతో సుసంపన్నం చేసిన ఎంతో మంది కవులు, పండితుల తరతరాల వారసులు పాల్గొంటున్న ఇదో అపూర్వ సమ్మేళనం. ఇది కేవలం వారు తమ వారసుల కోసం మిగిల్చిన సంపద కాదు. ఇది తెలుగు జాతి సంపదన్నారు. వారు సృష్టించిన ఈ సాహిత్యాన్ని భద్రపరిచి, భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. మహాకవులైన తిక్కన, ఎర్రా ప్రగడ, కంచెర్ల గోపన్న, కొప్పరపు సోదర కవులు, పోతన, శ్రీనాథుడు, పరవస్తు చిన్నయసూరి, వేంకట, పార్వతీశ్వర జంట కవులకు ఈ వేదికపై వారి వారసులమధ్య పుష్పాంజలి ఘటించే అవకాశం రావడం మా అదృష్టం" అన్నారు.

ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా విశిష్టఅతిథులుగా పాల్గొన్న తలుపూరు వెంకట రామకృష్ణ, మహాకవి తిక్కన 19వ తరం వంశీయులుబీ గుడ్లూరు వెంకట పద్మనాభరావు, మహాకవి ఎర్రాప్రగడ 9వ తరం వారసులుబీ ఎర్రాప్రగడ రామకృష్ణ, ప్రముఖ రచయితబీ కంచర్ల శ్రీనివాసరావు, కంచెర్ల గోపన్న (భద్రాచల భక్తరామదాసు) 10వ తరం వారసులుబీ మా శర్మ, కొప్పరపు కవుల మనుమడు, ప్రముఖ పాత్రికేయులు, కొప్పరపు కళాపీఠం వ్యవస్థాపకులుబీ నెల్లుట్ల రమాదేవి, మహాకవి పోతన 10వ తరం వంశీయులు, ప్రముఖ రచయిత్రిబీ డా. కావూరి శ్రీనివాస్ శర్మ, శ్రీనాథ మహాకవి వంశీకుడు, ప్రముఖ కవి, శాసన, చారిత్రిక పరిశోధకుడుబీ డా. వోలేటి పార్వతీశం, వేంకట పార్వతీశ్వరకవుల పౌత్రుడు, వచనకవి, గేయకవిబీ పరవస్తు ఫణిశయన సూరి, పరవస్తు చిన్నయసూరి ఐదో తరం వారసులు పాల్గొని వారి వారి పాండిత్య వైభవాలను ఆవిష్కరించారు. ఈ సాహిత్యసభలో పాల్గొని విజయవంతంచేసిన అతిథులకు, ప్రసారం చేసిన మాధ్యమాలకు, కార్యకర్తలకు, తానా సంస్థ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.




# లండన్‌లో భారత జాతీయ చేనేత శారీ వాకథాన్-2023

భారతీయ చేనేత, నేత కార్మికులను ప్రోత్సహించడానికి, వారికి మద్దతుకోసం ఆగస్టు ఏడో తేదీన 'జాతీయ చేనేత దినోత్సవం నేపథ్యంలో బ్రిటన్ రాజధాని లండన్‌లో శారీ వాకథాన్-2023 నిర్వహించారు. బిఐడబ్ల్యూ సహకారంతో బ్రిటిష్ ఉమెన్ ఇన్ శారీస్ సంస్థ వ్యవస్థాపకురాలు డాక్టర్ దీప్తి జైన్ ఈ వేడుకలు నిర్వహించారు. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఈ కార్యక్రమానికి బ్రిటన్‌లోని వివిధ రాష్ట్రాల నుంచి 500 మందికి పైగా భారతీయ మహిళలు హాజరయ్యారు. శారీ వాకథాన్‌లో భారత్‌లో అందమైన ప్రాంతీయ చేనేత చీరలు ధరించారు. శారీ వాకథాన్ ప్రాంతీయ చేనేత, నేత గొప్ప సాంస్కృతిక వారసత్వం, అందాల ప్రదర్శనకు నిర్వహించిన శారీ వాకథాన్-2023కి సెంట్రల్ లండన్‌లోని ట్రాఫాల్గర్ స్క్వేర్ నుంచి ప్రారంభమై 10-డౌనింగ్ స్ట్రీట్ మీదుగా పార్లమెంట్ స్క్వేర్ వద్ద గల మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ముగిసింది.

వాకథాన్-2023లో పాల్గొన్న మహిళలు జాతీయ గీతాలాపనతో, ప్రాంతీయ భాషా గేయాల ఆలాపనతో సాగారు. తెలంగాణలోని గద్వాల్, పోచంపల్లి, పోచంపల్లి ఇక్కత్, నారాయణపేట, గొల్లభామ వంటి చేనేత చీరలతో 40 మందికి పైగా తెలంగాణ మహిళల బృందం శారీ వాకథాన్‌లో పాల్గొన్నది. మన చేనేత వస్త్రాలపై అవగాహన కల్పించడంతోపాటు మన రాష్ట్ర, దేశానికి గల గొప్ప సాంస్కృతిక వారసత్వ ప్రదర్శన కోసం శారీ వాకథాన్ నిర్వహించారు. అంతర్జాతీయంగా నిర్వహిస్తున్న ప్రమోషన్ల కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొని చేనేత కార్మికుల జీవనోపాధికి తోడ్పాటునందించాలని ఆకాంక్షిస్తున్నామని బ్రిటిష్ ఇన్ ఉమెన్ శారీస్ తెలంగాణ కోఆర్డినేటర్లు ప్రతిమ, జ్యోతి, అనూష, సాధన, సింధు, గోద పేర్కొన్నారు.



# సీఎం కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ.. ఘనంగా సంబురాలు

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం, మానవీయకోణంలో మునుపెన్నడూ ఏ ప్రభుత్వం చేయని విధంగా చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకున్నారని బీఆర్ఎస్ క్వీన్స్‌ల్యాండ్ రాష్ట్ర కన్వీనర్ సాదం శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆస్ట్రేలియా క్వీన్స్‌ల్యాండ్‌లోని భారత రాష్ట్ర సమితి శ్రేణులు ఆర్టీసీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేస్తూ సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో ఆర్టీసీ ఉద్యోగులకు చాలా అన్యాయం జరిగిందని, వారి గోసను అర్థం చేసుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంత గొప్ప నిర్ణయం తీసుకోవడం హర్షణీయన్నారు. అలాగే 19 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ నిర్ణయం, పటాన్చెరు %--% మేడ్చల్ %--% తుంకుంట వరకు మెట్రోరైలు విస్తరణ నిర్ణయాన్ని కూడా అభినందిస్తూ ఆనందోత్సాహాలతో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శ్రీకర్, విరించి తదితరులు పాల్గొన్నారు.



# విజయ్, సమంత ఖుషి ట్రైలర్ విడుదలకు ముహూర్తం ఫిక్స్

విజయ్ దేవరకొండ, సమంత జంటగా నటిస్తున్న ప్రేమకథా చిత్రం ఖుషి. శివ నిర్వాణ దర్శకత్వం. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం లో జయరాం, సచిన్‌ఖేడేకర్, మురళీశర్మ, లక్ష్మీ, అలీ, శరణ్య తదితరులు నటిస్తున్నారు. ఇటీవలే షూటింగ్‌ను పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఇప్పటికే మేకర్స్ ఈ సినిమా నుంచి విడుదల చేసిన ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్‌తోపాటు నా రోజా నువ్వే, ఆరాధ్య ఖుషి అంటూ సాగే పాటలకు సోషల్‌మీడియాలో మంచి స్పందన లభిస్తున్నది. ఈ నెల 9న ట్రైలర్‌ను విడుదల చేయ-ంబోతున్నారు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ ఈ సినిమా పాటలు శ్రోతలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సోషల్‌మీడియాలో వ్యూస్‌పరంగా కొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి. ట్రైలర్ కూడా అదే స్థాయిలో మెప్పిస్తుందనే నమ్మకం ఉంది. హృద్యమైన ప్రేమకథా చిత్రంగా అందరిని ఆకట్టుకుంటుంది. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నాం అన్నారు. సెప్టెంబర్ 1న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి కెమెరా: జి.మురళి, సంగీతం: హిషామ్ అబ్దుల్ వాహబ్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: శివ నిర్వాణ.

# స్కంద చిత్రం త్వరలో...



రామ్ పోతినేని, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న సినిమా స్కంద. ఈ భారీ బడ్జెట్ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. రామ్ పోతినేని, శ్రీలీల డ్యాన్స్ చేస్తున్న స్టిల్ బయటకు వచ్చి వైరల్ గా మారింది. అఖండ మూవీ తర్వాత బోయపాటి చేస్తున్న సినిమా ఇది. దీంతో, సహజంగానే ఈ మూవీ అంచనాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. త్వరలోనే ట్రైలర్ ని విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమా సెప్టెంబర్ 15న విడుదల కానుంది. మొదట ఈ మూవీని అక్టోబర్‌లో విడుదల చేయాలని అనుకున్నారు. కానీ, ప్రీ పోన్ కావడం విశేషం. కామన్‌గా స్టార్ హీరోల సినిమాలకు సంబంధించి షూటింగ్స్ లేట్ వంటి కారణాల వల్ల రిలీజ్ డేట్ పోస్ట్‌పోన్ చేస్తారు. కానీ రామ్, బోయపాటి చిత్రం మాత్రం అనుకున్న తేదీ కంటే ముందే వస్తుండటంతో ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఇదిలా ఉండగా, రామ్ చివరగా వారియర్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆ మూవీ డిజాస్టర్ గా మారింది. దీంతో, రామ్ ఆశలన్నీ ఈ మూవీపైనే ఉన్నాయి. మరి ఈ మూవీతో ఎంత వరకు ఆకట్టుకుంటాడో చూడాలి.



# బిజీ హీరోయిన్‌గా శ్రీలీల

టాలీవుడ్ లో ప్రస్తుతం బిజీ హీరోయిన్‌గా శ్రీలీల పేరు వినవస్తుంది. చాలా మంది హీరోలు తమ సినిమాలు ప్రకటిస్తున్నారు. అయితే, అన్ని సినిమాల్లోనూ శ్రీలీల పేరు ఉంటోంది. అందరు హీరోలు తమ పక్కన హీరోయిన్ గా శ్రీలీలే ఉండాలని అనుకుంటున్నారు. అందుకే, స్టార్ హీరోల దగ్గర నుంచి చిన్న హీరోల వరకు అన్ని సినిమాల్లోనూ ఆమె నటిస్తోంది. ఆమె చేతిలో దాదాపు ఇప్పుడు పదికి పైగా సినిమాలు ఉండటం విశేషం. అందరూ హీరోలు తమ సినిమాల్లో శ్రీలీలే ఉండాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో, ఆమె తన బిజీ షెడ్యూల్ తో అన్ని సినిమాల్లోనూ నటిస్తూ, అదరగొడుతోంది. కేవలం శ్రీలీల కాల్షీట్స్ కారణంగానే ఆలస్యమౌతున్న సినిమాలు కూడా ఉన్నాయి. దీనిని బట్టి ఆమె డిమాండ్ ఎలా ఉందో స్పెషల్ గా చెప్పక్కర్లేదు.అయితే, ఆమెకు అంత క్రేజ్ ఉండటానికి ఆమె డ్యాన్స్ కూడా ఒక కారణం అని చెప్పొచ్చు. శ్రీలీల డ్యాన్స్ కి విపరీతమైన క్రేజ్ ఉంది. ఎంత కష్టమైన స్టెప్ అయినా, సులభంగా వేసేస్తుంది. ఆమెతో కలిసి డ్యాన్స్ వేయడం అంత సులభం కాదు. అయితే, డ్యాన్స్ వచ్చినవారితోనే వేస్తేనే కదా మజా వచ్చేది అందుకే, చాలా మంది హీరోలు శ్రీలీలతో ఒక్క స్టెప్ అయినా వేయాలని అనుకుంటున్నారు. ఇదిలా ఉండగా, శ్రీలీల ప్రస్తుతం నితిన్ తో కలిసి ఎక్స్ ట్రా మూవీలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీని నితిన్ తన సొంత బ్యానర్ లో తెరకెక్కిస్తున్నారు. వక్కంతం వంశీ దర్శకత్వం వహిస్తున్నారు. కాగా, ఈ మూవీ నుంచి తాజాగా ఓ పాటను విడుదల చేశారు. భారీ బడ్జెట్ తో నిర్మితమవుతున్న ఈ సినిమా నుంచి తాజాగా 'డేంజర్ పిల్లా పిల్లా' అనే ఫుల్ సాంగ్ ను రిలీజ్ చేశారు. కాగా ఈ మూవీలో ఈ పాటకు శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు.

# కోకాపేట భూముల వేలం....100కోట్లు....!

## హైదరాబాద్ భూముల ధరలకు రెక్కలు





హైదరాబాద్‌లోని కోకాపేట భూములను తెలంగాణ ప్రభుత్వం హెచ్ఎండిఏ ద్వారా వేలం వేసినప్పుడు ఎవ్వరూ ఊహించనంతటి ధరలో భూములు అమ్ముడుపోవడం ఎంతోమందిని నివ్వెరపరిచింది. ఊహించనంతటి స్థాయిలో ఆ భూములకు రికార్డు స్థాయిలో ధరలు వచ్చాయి. హైదరాబాద్ చరిత్రలోనే అత్యధికంగా ఎకరం ధర రూ. 100 కోట్లు పలికింది. రికార్డు స్థాయిలో భూముల ధరలు పలకడం మార్కెట్ వర్గాల్లో సంచలనంగా మారింది. కోకాపేట నియో పోలిస్ భూముల వేలం ద్వారా ప్రభుత్వానికి రూ. 3,319.60 కోట్ల ఆదాయం సమకూరింది. వేలంలో అత్యధికంగా ఎకరం భూమి రూ. 100.75 కోట్లు పలకగా, అత్యల్పంగా రూ. 67.25 కోట్లు పలికింది. ఎకరం భూమి సగటున రూ. 73.23 కోట్లు పలికింది. కోకాపేట నియో పోలిస్ ఫేజ్-2లో 45.33 ఎకరాలకు హెచ్ఎండీఏ వేలం నిర్వహించింది. తొలి సెషన్‌లో ఫేజ్-2లోని 6, 7, 8, 9 ప్లాట్ల వేలం నిర్వహించగా, రెండో సెషన్‌లో 10, 11, 14 ప్లాట్లకు వేలం నిర్వహించారు. ఈ వేలంలో షాపూర్ జీ పల్లోంజి, ఎన్‌సీసీ, మైహోం, రాజ్‌పుష్ప తదితర ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థలు పాల్గొన్నట్లు సమాచారం. నియో పోలిస్ ఫేజ్-2లోని 6, 7, 8, 9 ప్లాట్ల వేలం ద్వారా హెచ్ఎండీఏకు రూ. 1,532.50 కోట్ల భారీ ఆదాయం సమకూరింది. 10వ నెంబర్ ప్లాట్‌లోని ఎకరం భూమి ధర అత్యధికంగా రూ. 100.75 కోట్ల ధర పలికింది. 3.6 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 10వ నెంబర్ ప్లాట్‌ను ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ రాజపుష్ప, హ్యాపీ హైట్స్ కలిసి రూ. 362.70 కోట్లకు దక్కించుకున్నాయి. 7.53 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 11వ ప్లాట్‌లో ఎకరం ధర అత్యల్పంగా రూ. 67.25 కోట్లు ధర పలికింది.

ఇదిలా ఉంటే హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన మరో ప్రభుత్వ భూముల వేలంలో మరో రికార్డు క్రియేట్ అయ్యింది. నగర శివారు.. ఐటీ కారిడార్ కు ఒక పక్కగా ఉండే మోకిలలో గజం భూమి ధర రూ.లక్ష దాటేసిన వైనం మరింత షాకింగ్ గా మారింది. టౌన్ షిప్ అన్నది పెద్దగా లేకుండా.. కనుచూపు మేర ఖాళీగా ఉండే భూముల్లో.. గజం భూమి ధర రూ.లక్ష దాటేసిన వైనంతో రియల్ ఎస్టేట్ వర్గాలు సైతం ఉలిక్కిపడుతున్నాయి. వ్యాపారులకే షాకింగ్ గా మారిన ధరలు.. సామాన్యులకు మరింత ఇబ్బందిగా మారాయి. నగర శివారులోనే గజం భూమి ధర రూ.లక్ష దాటితే పరిస్థితేంటి? అన్నది ప్రశ్నగా మారింది. ఈ ధరల జోరు చూస్తున్నప్పుడు ఇది బలుపా? వాపా? అన్నది పెద్ద ప్రశ్నగా మారింది. మోకిలలో తాజాగా జరిగిన వేలంలో 50 ప్లాట్లను వేలం వేయగా.. మరో రెండు వారాల్లో మరో 200 ప్లాట్లు (ఖాళీ స్థలాలు) వేలం వేయనున్నారు. హైప్ క్రియేట్ చేసేందుకు కొందరు జట్టుగా మారి ఇలా ధరల్ని పెంచేస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. తాజా వేలంలో చదరపు గజం గరిష్ఠంగా రూ.1.05 లక్షల ధర పలగ్గా.. కనిష్ఠంగా రూ.72 వేలకు అమ్ముడైంది. సరాసరిన మొత్తం ప్లాట్లకు గజం రూ.80,397కు అమ్ముడైంది. నార్సింగ్ - శంకర్ పల్లి రోడ్డుకు 2 కిలోమీటర్ల దూరంలో ఉండే మోకిలాలో హెచ్ఎండీఏకు 165 ఎకరాల భూమి ఉంది. తొలి విడతలో 15,800 చదరపు గజాల్లోని 50 ప్లాట్లు అమ్మారు. అప్ సెట్ ధర రూ.25వేలుగా నిర్ణయించగా.. నిర్ణయించిన ధరకంటే మూడు.. నాలుగు రెట్లు ఎక్కువ ధరకు అమ్ముడయ్యాయి. మొత్తం 50 ప్లాట్లకు రూ.40కోట్ల ఆదాయం వస్తుందని ప్రభుత్వం ఆశిస్తే.. అంతకుమూడు రెట్లు అధికంగా రూ.121.4 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. ఇంత భారీ ఎత్తున ధరలు పెరగటం వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువంటున్నారు. మహానగరి సంపన్న వర్గాలకు మాత్రమే తప్పించి.. మిగిలిన వారికి బతికే అవకాశం లేని విధంగా మారితే నష్టమంటున్నారు.

కోకాపేట, పరిసర ప్రాంతాల్లో 400 ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయి. ఈ భూములను వేలం వేయాలని రాష్ట్ర ప్రభుత్వం గతంలో నిర్ణయించింది. రూ.400 కోట్లతో ఈ ప్రాంతంలో మౌలిక వసతులను కల్పించిన హెచ్ఎండీఏ.. దశల వారీగా భూములను వేలం వేస్తున్నారు. అంతకు ముందు ఫస్ట్ ఫేజ్‌లో భాగంగా.. 2021లో కోకాపేట, ఖానామేట్‌లో 65 ఎకరాలను భూములను వేలం వేశారు. అప్పట్లో ప్రభుత్వానికి రూ.2700 కోట్ల ఆదాయం వచ్చింది. ఇప్పటి వరకూ తెలంగాణ ప్రభుత్వం కోకాపేట ప్రాంతంలో 110.33 ఎకరాలను వేలం వేయగా.. రూ.6 వేల కోట్లకుపైగా ఆదాయం వచ్చింది. మౌలిక వసతుల కల్పనకు ఎకరానికి సగటున దాదాపు కోటి రూపాయలు ఖర్చు చేయగా.. ఇప్పటి వరకూ వేలంలో ఎకరానికి రూ.55 కోట్ల చొప్పున ప్రభుత్వానికి ఆదాయం లభించింది. భవిష్యత్తులో ఇది మరింత పెరిగినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. అంటే 400 ఎకరాలను వేలం వేస్తే.. తెలంగాణ ప్రభుత్వానికి రూ.25 వేల కోట్ల దాకా ఆదాయం సమకూరే అవకాశం ఉంది.

ఎకరం భూమి రూ.100 కోట్లు అంటే గజానికి రెండ లక్షల పైమాటే. భూమికే ఇంత ధర పెడితే.. ఇక అక్కడ కట్టే భవనాలు ఇంకెంత ఖరీదు ఉంటాయో అర్థం చేసుకోవచ్చు.

ఇప్పుడు హైదరాబాద్‌లో అన్నీచోట్ల భూముల ధరలకు రెక్కలు వస్తున్నాయని రియల్ ఎస్టేట్ రంగ నిపుణులు చెబుతున్నారు.



30 YEARS OF
1993 - 2023

New Launch

SATTVA LAKERIDGE
Neopolis, Kokapet

RERA Number: P02400006230, P02400006231

SATTVA
TRUST, IT'S WHAT WE BUILD.



# AHEAD
## THE ADDRESS OF A LANDMARK INVESTMENT

NEOPOLIS - THE FUTURE.

SATTVA LAKERIDGE - THE GRAND ENTRANCE.

Neopolis is truly an icon of modern urban landscaping – an address reserved for those who don't just knock on the future, but claim it.

- 10 Mins from Financial District
- 15 Mins from HITEC City

AHEAD IN SO MANY ASPECTS, YOU'LL DISCOVER ONE, EVERY DAY.

G+37 FLOORS | 3, 4 & 5 BHK | 2100 - 5500 SFT | 6 ASTOUNDING TOWERS

One Astounding Expression: Wow!

THE 'FERN' TOWER. FOR THOSE WHO STAND TALL.

CENTRALISED AIR CONDITIONING
DOUBLE GLAZING GLASS
FLOOR-TO-CEILING WINDOWS
A HIGHER CEILING

Few of the many spectacular amenities

Party Lawn | Mini Theatre | Temperature Controlled Pool | Pet Park

PRIVATE ELEVATOR
TWO APARTMENTS PER FLOOR
MORE CARPET AREA
EXPLICITLY NEXT LEVEL

ACT AHEAD +91-81972 68811 sales.hyd@sattvagroup.in

Come Ahead

Sattva LakeRidge is brought to you by Sattva group, with 3 decades of unparalleled expertise in crafting cutting-edge Commercial and Residential buildings, across 6 Indian cities.

Corporate Office: Sattva Group, Salarpuria Windsor, No.3, Ulsoor Road, Bengaluru - 560 042 Karnataka, India | E-mail: sales.hyd@sattvagroup.in | Toll Free Number 1800 121 33 44 | www.sattvagroup.in

This is not an offer, an invitation to offer and/or commitment of any nature. This contains artistic impressions and stock images for illustrative purpose and no warranty is expressly or impliedly given that the completed development will comply in any degree with such artist's impression as depicted. All specifications of the flat will be as per the final agreement between the parties. Recipients are advised to use their discretion in relying on the information/amenities described/shown therein.

CREDAI HYDERABAD | A Crisil 'A' STABLE RATED COMPANY Founding Member IGBC | An ICRA 'A' STABLE RATED COMPANY ISO 9001, 14001 & 18001 CERTIFIED | Bengaluru | Hyderabad | Mumbai | Pune | Kolkata | Chennai | Goa | Coimbatore

tempestadvertising.com

NCC Urban
43 years of
Delivering Excellence

# Few flats left for lucky buyers.

All the towers are almost completed.
Getting Ready to move in condition soon.

3380 sft 4 BHK Luxurious flats with all premium facilities at fast developing location.

NCC URBAN ONE
@ NARSINGI CIRCLE

RERA No.: PO2400000379
For Blocks - 6, 8 & 12

Join with
1300+
happy families
Integrated township with gated community



One last special unit of 5 BHK Duplex, just left for the lucky owner @ Gardenia, Gachibowli

NCC Urban Gardenia
@ GACHIBOWLI

Toll-Free: **767-100-4000**
saleshyd@nccurban.com | www.nccurban.com

Contact: **93907 82244, 99498 33255, 91001 77728**